ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.08.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉజ్బెకిస్థాన్ లో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు తాష్కెంట్ లో ఆ దేశ అధ్యక్షుడు Shavkat Mirziyoyev తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

2. నేపాల్‌లో ఆకస్మిక వరదల వల్ల మృతుల సంఖ్య 675 కి చేరుకుంది. తాజాగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని నేపాల్ వాతావరణ శాఖ హెచ్చరించింది.

3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రసంగం 137వ సంచిక ఈరోజు ఆకాశవాణి ద్వారా ప్రసారం అవుతుంది.

4. మహిళల టీ20 ఆసియా కప్ టోర్నమెంట్ లోభారత క్రికెట్ జట్టు తన తొలి మ్యాచ్ లో ఈరోజు దుబాయి లో థాయిలాండ్ తో తలపడుతుంది.

----------------------------

**PM – UZBEKISTAN**

ఉజ్బెకిస్థాన్ లో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు తాష్కెంట్ లో ఆ దేశ అధ్యక్షుడు Shavkat Mirziyoyev తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. తాష్కెంట్‌లోని అధ్యక్ష భవనంలో ఇద్దరు నేతలు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలపై ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించనున్నారు. ఈరోజు ఉజ్బెకిస్థాన్ యోగా ఫెడరేషన్ నిర్వహించే యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదట పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన నేరుగా ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ భవనానికి వెళ్తారు. అక్కడ ఇద్దరు నేతలు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు.

రక్షణ రంగంలో ఇద్దరు దేశాల మధ్య సహకారం నిరంతరం పెరుగుతోంది. దీనితో పాటు గనుల తవ్వకం, ముఖ్యంగా రేర్ ఎర్త్ మినరల్స్, బంగారం వంటి లోహాలు, ఇతర ఉపయోగకరమైన ఖనిజాలపై రెండు దేశాలు దృష్టి పెట్టనున్నాయి. అలాగే వైద్యరంగం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి రంగాలతో పాటు కనెక్టివిటీకి సంబంధించిన కొత్త మార్గాలను అన్వేషించడం ఈ ఇద్దరు నేతల చర్చలలో ప్రధానాంశాలుగా ఉండే అవకాశం ఉంది. ఈరోజు కొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది.

**NSD**

----------------------------

**NEPAL FLOOD**

నేపాల్‌లో ఆకస్మిక వరదల వల్ల మృతుల సంఖ్య 675కి చేరింది. కనీసం 320 మంది విదేశీ పౌరులతో సహా దాదాపు 2,400 మంది ఆచూకీ లేకుండా పోయారు. కమ్యూనికేషన్ కోల్పోయిన 261 మంది విదేశీ పర్యాటకులతో సహా 4,400 మందికి పైగా వ్యక్తులను రక్షించారు, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎనిమిది జిల్లాల నుండి 675 మృతదేహాలను వెలికితీసినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. చిత్రవన్, నవల్‌పరాసి తూర్పు, నవల్‌పరాసి పశ్చిమ జిల్లాలలో అత్యధిక మృతదేహాలు లభ్యమయ్యాయి. 15,000 మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించారు. వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి, సహాయక సామగ్రిని అందించడానికి హెలికాప్టర్లు నిరంతరం చక్కర్లు కొడుతున్నాయి. తీవ్రంగా దెబ్బతిన్న రసువా జిల్లాలో వర్షం, పొగమంచు కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన గాలింపు, రక్షణ చర్యలను నిన్న తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. చైనా సరిహద్దు వైపు కూడా ఏడుగురు మరణించారని, 550 మందికి పైగా గల్లైనట్లు చైనా అధికారులు వెల్లడించారు. వరద ప్రభావిత ప్రజల వెంటే ప్రభుత్వం ఉంటుందని, అందుబాటులో ఉన్న అన్ని ప్రభుత్వ వనరులను సమీకరించి ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాలలో రక్షణ బృందాలు, వైద్య సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నట్లు నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ తెలిపారు. మళ్లీ వర్షాలు కూరుస్తుండడంతో అత్యంత తీవ్రంగా దెబ్బతిన్న కొన్ని ప్రాంతాలను

చేరుకోవడం కష్టతరమవుతోందని అత్యవసర బృందాలు తెలియచేశాయి. భోటే కోషి నదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం కొత్తగా వరద హెచ్చరికను జారీ చేసింది. నది పరీవాహక ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాలలో భోటే కోషి నదికి సమీపంలో ఉండే ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. టిబెట్‌లో ఉద్భవించిన భోటే కోషి వేగంగా ప్రవహించే ఒక హిమాలయ నది. రసువా జిల్లాలో ఇటీవలి ఆకస్మిక వరదలు భారీ విధ్వంసాన్ని సృష్టించిన నేపథ్యంలో ఈ తాజా హెచ్చరిక జారీ అయింది.

**NSD**

---------------------------

**MEA - NEPAL FLOOD**

నేపాల్‌లో ఇప్పటివరకు 108 మంది భారతీయ పౌరులను రక్షించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సోషల్ మీడియా పోస్ట్‌లో విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, అంతకుముందు సంబంధాలు కోల్పోయిన సుమారు 50 మంది భారతీయ పౌరులతో తిరిగి కాంటాక్ట్ ఏర్పడినట్లు వెల్లడించారు. 275 మంది భారతీయ పౌరులు ఆచూకీ లేకుండా పోయారని, ఇతర జాతీయతలు కలిగి ఉన్న సుమారు 128 మంది భారతీయ సంతూతి వ్యక్తులు కూడా గల్లైౖ ఉన్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, త్వరగా రక్షించే ప్రయత్నాల కోసం భారత ప్రభుత్వం నేపాల్, చైనా అధికారులతో కలిసి నిరంతరం సమన్వయంతో పనిచేస్తోందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖలో 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే కాఠ్మాండు, బీజింగ్‌లలోని భారత రాయబార కార్యాలయాలలో 24/7 హెల్ప్‌లైన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, 11 టన్నుల సహాయక సామగ్రితో కూడిన నాల్గవ సి-130జె హెర్క్యులస్ విమానం నిన్న కాఠ్మాండుకు వెళ్లినట్లు తెలిపారు. ఆన్-గ్రౌండ్ అసెస్‌మెంట్ ఆధారంగా ప్రత్యేక పరికరాలతో కూడిన 13 మంది సభ్యుల భారతీయ సైన్యపు టన్నెల్ రెస్క్యూ బృందాన్ని ఈ విమానం ద్వారా పంపినట్లు వెల్లడించారు. అదనంగా, మృతదేహాలను గుర్తించడానికి డీఎన్ఏ

నమూనాల విశ్లేషణలో సహాయం చేయడానికి ఆరు ఫోరెన్సిక్ బృందాలకు చెందిన 19 మంది సభ్యుల బృందం కూడా వెళుతోంది.

**NSD**

**----------------------------**

**RAJNATH INDUSTRY CONCLAVE**

లక్నోలో తన మూడు రోజుల పర్యటనలో భాగంగా చివరిదైన మూడవ రోజు ఈరోజు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండస్ట్రీ కాంక్లేవ్‌ను ఉద్దేశించి ప్రస和ిించనున్నారు. 'పీఎం సేతు యోజన' కింద ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, వృత్తి విద్యకు సంబంధించిన అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు. కాంక్లేవ్‌లో పాల్గొనడానికి ముందు, సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రనాన్ని ఆలకిస్తారు. అలాగే ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమక్షంలో లక్నో కంటోన్మెంట్ ప్రాంతంలో 101 కోట్ల రూపాయల విలువైన 12 అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.

**NSD**

**----------------------------**

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. కాగా నెలవారీగా ప్రసారమయ్యే ఈ రేడియో కార్యక్రమంలో ఇది 137వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఒ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఈ కార్యక్రమ తెలుగు అనువాదాన్ని వినవచ్చు.

**NSD**

**----------------------------**

**BHAGAWAT - US VISIT**

హిందుత్వ అనేది ప్రతి మానవుని గౌరవాన్ని గుర్తిస్తుందని, ఒకే సత్యానికి దారితీసే వివిధ మార్గాలను అంగీకరిస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు న్యూయార్క్‌లో జరిగిన "వన్ వరల్డ్, వన్ హ్యూమానిటీ" (ఒక ప్రపంచం, ఒక మానవత్వం) మత నాయకుల సదస్సులో (RSS) సర్ సంఘ చాలక్ పాల్గొన్నారు. భారతదేశంలో ముస్లింలకు చోటు ఉండకూడదని నమ్మే హిందువు, హిందువు కాదని స్పష్టం చేశారు.. 2018లో ఢిల్లీలో జరిగిన ఒక ఉపన్యాసాల పరంపరలో ముస్లింలు అడిగిన ప్రశ్నకు తాను ఇదే సమాధానం ఇచ్చినట్లు భగవత్ గుర్తు చేసుకున్నారు. హిందూ గుర్తింపునకు మతపరమైన వైవిధ్యాన్ని, ప్రతి వ్యక్తి సమాన విలువను అంగీకరించడం అవసరమని ఆయన అన్నారు. తాను మతపరమైన పండితుడు లేదా మతాధికారి కానని ఈ సమావేశంలో భగవత్ చెప్పారు. తన అనుభవమంతా భారతీయ సమాజంలో పని చేయడం ద్వారా, మానవజాతి ఐక్యతను గుర్తించే దాని సుదీర్ఘ సంప్రదాయం నుంచే వచ్చిందని ఆయన అన్నారు.

**NSD**

---------------------------

**GOVT - PER DROP MORE CROP**

ఈ ఏడాది జూలై నాటికి 'పెర్ డ్రాప్ మోర్ క్రాప్' (Per Drop More Crop) పథకం కింద 115 లక్షల హెక్టార్లకు పైగా సాగు భూమిని సూక్ష్మ సేద్యం (మైక్రో-ఇరిగేషన్) పరిధిలోకి తెచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. వ్యవసాయ రంగంలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పొలం స్థాయిలో నీటిని సమర్థవంతంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఈ చొరవ జనవరి 2006లో సూక్ష్మ సేద్యం కోసం కేంద్ర ప్రాయోజిత పథకంగా ప్రారంభమైంది. 2015-16 నుండి 2021-22 వరకు దీనిని అధికారికంగా 'పెర్ డ్రాప్ మోర్ క్రాప్' గా మార్చి, ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజనలో ప్రధాన భాగంగా అమలు చేశారు.

**NSD**

---------------------------

**REV KARNATAKA - CENTENARY CELEBRATION**

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే శతజయంతి వేడుకలను ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నిన్న బెంగళూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. వికేంద్రీకరణ, త్రిసభ్య పాలన, బలమైన ఫెడరలిజం లోకాయుక్త బలోపేతం కోసం నిలబడిన ఒక గొప్ప రాజనీతిజ్ఞుడిగా హెగ్డేని అభివర్ణించారు. రామకృష్ణ హెగ్డే ప్రజల అధికారాన్ని ఒక విశ్వాసపాత్రమైన బాధ్యతగా (స్టూవార్డ్‌షిప్ ఆఫ్ ట్రస్ట్) భావించారని ఆయన పేర్కొన్నారు. గ్రామసభలు, పంచాయతీల ద్వారా స్థానిక పాలనలో పౌరుల భాగస్వామ్యాన్ని ఆయన గట్టిగా నమ్మారని , ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో ఉంటూ పౌరులకు మరింత చేరువయ్యేలా వ్యవస్థలను సృష్టించడానికి ఆయన ప్రయత్నించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**NSD**

----------------------------

**CRICKET-WOMEN'S T20 ASIA CUP**

మహిళల క్రికెట్‌లో, టీ20 ఆసియా కప్ టోర్నమెంట్ లో భారత జట్టు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈరోజు థాయ్‌లాండ్‌తో మొదటి మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8:30 గంటలకు ప్రారంభమవుతుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ భారత జట్టుకు నాయకత్వం వహిస్తుండగా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ టోర్నమెంట్ చరిత్రలో ఇప్పటివరకు జరిగిన ఐదు ఎడిషన్లలో మూడు సార్లు విజేతగా నిలిచిన భారత్, అత్యంత విజయవంతమైన జట్టుగా కొనసాగుతోంది. అయితే, గత టీ20 ప్రపంచ కప్‌లో గ్రూప్ దశలోనే నిష్క్రమించిన తర్వాత వారు ఈ టోర్నమెంట్‌లోకి బరిలోకి దిగుతున్నారు. ఎనిమిది జట్లు పాల్గొంటున్న ఈ మహిళల టీ20 ఆసియా కప్‌లో భారత్.. థాయ్‌లాండ్, హాంగ్ కాంగ్, పాకిస్థాన్‌లతో కలిసి గ్రూప్-ఏ లో ఉంది.

**NSD**

----------------------------

**PM – UZBEKISTAN**: Prime Minister Narendra Modi will hold bilateral talks with president of Uzbekistan Shavkat Mirziyoyev in Tashkent today. The two leaders will review cooperation in trade and investment, defence, digital connectivity, energy, education and people-to-people domains at the Presidential Palace. Today Prime Minister Narendra Modi will first attend a yoga program organized by the Yoga Federation of Uzbekistan and after that he will directly go to the palace of Uzbekistan President Shavkat Mirziyey where both the leaders will participate in bilateral talks. Both the leaders will review cooperation in the areas of trade and investment, defense, digital connectivity, energy, education and people-to-people relations at the Presidential Palace. Cooperation between the two countries is continuously increasing in the field of defence, but both the countries will focus on mining, especially rare earth minerals, metals like gold, other useful minerals, besides this, the field of medicine, agriculture and skill development, as well as finding new avenues of connectivity can be focus of discussion between two leaders. Due to the Prime Minister's efforts, trade between the two countries has increased by 300 percent in the last 10 years. Together, the two countries are aiming to double the current 1 billion dollar trade in the coming years. In this regard, some important agreements may be signed today. <>

**NEPAL FLOOD:** Nepal's flash flood death toll has risen to 675 as search and rescue operations continue amid renewed rainfall and fears of further flooding. Nearly 2,400 people remain missing, including at least 320 foreign nationals. More than 4,400 people have been rescued or evacuated, including 261 foreign tourists who had lost contact. Nepal Police reported that 675 bodies have been recovered from eight districts, with the highest numbers reported in Chitawan, Nawalparasi East, and Nawalparasi West. Over 15,000 security personnel have been deployed, while helicopters are carrying out repeated sorties to rescue stranded people and deliver relief supplies. According to officials in hard-hit Rasuwa district, search and rescue operations resumed yesterday after being temporarily halted because of rain and fog. Seven people have also died on the Chinese side of the border, with more than 550 reported missing, according to Chinese authorities. Nepal's Prime Minister Balendra Shah said the government stands with the flood-affected citizens and that its first priority is to save every citizen's life by mobilizing all available government resources. Nepal's

Foreign Minister Shisir Khanal said search and rescue teams, medical personnel, and emergency responders are working together in the affected areas. The Mugling-Kathmandu highway, a major road link connecting the capital with other parts of the country, reopened yesterday after remaining closed since Wednesday. But several other roads remain blocked or difficult to access. Renewed rainfall is adding to the difficulties, with emergency teams warning that worsening weather and damaged infrastructure are making it harder to reach some of the worst-hit areas. Nepal's weather department has warned of further rainfall and thunderstorms in the flash-flood-affected areas, threatening to disrupt ongoing rescue and relief operations.

**MEA - NEPAL FLOOD**: The External Affairs Ministry has said that 108

Indian nationals have been rescued so far in Nepal following flash flood tragedy on Wednesday. In a social media post, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that the contact was re-established with around 50 Indian nationals who were earlier uncontactable. The Ministry said that 275 Indian nationals are reportedly missing and around 128 people of Indian origin, holding other nationalities also remain missing. As per local government source, 598 Indian nationals crossed into Nepal from China in the last two days. Meanwhile 900 Indian Nationals who are yet to depart from China are safe and Indian Embassy in Beijing is in touch with them directly or through the local government. The Ministry added that Government of India has been working in close coordination with the Nepali and Chinese authorities for the early rescue and relief efforts of those affected by the floods. A round-the-clock Control Room has been established in the Ministry of External Affairs and Indian Embassies in Kathmandu and Beijing have 24/7 helplines operational. It said, both Embassies have also remained engaged with the all the relevant stakeholders to ensure effective coordination of search, rescue and relief efforts. Government of India has offered the National Disaster Response Force to support Nepal’s search and rescue efforts and also mobilised immediate humanitarian assistance with Indian Air Force aircraft carrying emergency relief material to Nepal. In the meantime, External Affairs Minister Dr S Jaishankar said that a fourth aircraft sortie, C130J Hercules, with 11 tonne assistance was sent to Kathmandu yesterday. In a social media post, Dr Jaishankar said that the aircraft is carrying a 13-member

Indian Army tunnel rescue team with specialist equipment based on the recce team's on-ground assessment, to assist the on-going search and rescue efforts of Nepali disaster response teams. In addition, a 19-member contingent of six forensic teams is also being sent to assist in the analysis of DNA samples for identification of mortal remains. A total of 68.5 tonnes of relief material comprising essential medicines, portable generator sets, food packets, water purification tablets and technical equipment have been airlifted to Kathmandu so far. The Minister said that additionally, 16-trucks carrying equipment for a 230 feet Single Lane Modular Steel Bridge have reached Nepal. Beside equipment for installation of seven more Bailey bridges will be supplied soon and Technical teams for their installation are expected to reach shortly.

**RAJNATH INDUSTRY CONCLAVE**: Defence Minister Rajnath Singh will address the Industry Conclave in Lucknow today, on the third and last day of his three days visit to city. The conclave is being organized under the PM Setu Yojana, where discussions will be held on topics related to skill development, entrepreneurship, and vocational education. Before attending the conclave, Mr Singh will listen the Prime Minister Narendra Modi's Mann Ki Baat programme. He will also lay the foundation stones for 12 development projects worth rupees 101 crore in the Lucknow Cantonment area in the presence of Chief Minister Yogi Adityanath. On the second day of his visit yesterday, Defence Minister inaugurated the Fragrance Park in Lucknow and said that parks and public spaces bring people together. In an increasingly busy lifestyle, such spaces help strengthen social bonds. During the programme, he unveiled statues of Lala Lajpat Rai and Shaheed Bhagat and also laid the foundation stone of various development projects worth rupees 4,313 lakh. He also addressed the 11th Convocation ceremony of Babasaheb Bhimrao Ambedkar University and inaugurated a senior citizens' home in Gomti Nagar area.

**BHAGAWAT - US VISIT**: Rashtriya Swayamsevak Sangh (RSS) chief Mohan Bhagwat has said that a Hindu who believes Muslims should have no place in India ceases to be a Hindu, asserting that Hindutva recognises the dignity of every human being and accepts different paths to the same

truth. Speaking at the "One World, One Humanity" faith leaders' conference in New York, Mr Bhagwat recalled a question posed to him by Muslims during a lecture series in Delhi in 2018, where he answered the same. He said Hindu identity required an acceptance of religious diversity and the equal worth of every individual. Mr Bhagwat said, if you want to call yourself Hindu, you must believe that all paths lead to the same goal. Every human being has dignity, and there is no difference between human beings. All these differences decorate nature, and we have to acknowledge them. But the reality that is always present is that we are one. Mr Bhagwat told the gathering of faith leaders that he was neither a religious scholar nor a religious authority. His experience, he said, came from working within Indian society and its long tradition of recognising the unity of humanity. He said India's tradition of coexistence had endured despite invasions and the loss of several elements of its civilisational heritage. Mr Bhagwat said religious leaders must continue educating society because deviations could emerge when the message of human unity was not reinforced. He described the task as difficult but necessary in the present global climate. Mr Bhagwat has served as the RSS Sarsanghchalak, or chief, since 2009. His remarks in New York came during the organisation's centenary period and formed part of his broader message on social harmony, religious coexistence and the concept of the world as one family.

**REV KARNATAKA - CENTENARY CELEBRATION**: Vice President C P

Radhakrishnan inaugurated the Centenary celebration of Karnataka former Chief Minister Ramakrishna **Hegde** in a function organised in Bengaluru today. In his address the Vice President described **Hegde** as a statesman who stood for decentralisation, three tier governance, strong federalism and strengthening of Lokayuktha. Ramakrishna **Hegde**, he noted, considered public office as a stewardship of trust. He believed in local governance and citizen participation through gram sabhas and the Panchayats. He tried to create systems through which the government could become more responsive, accountable and closer to the citizens. The Vice President noted that a meaningful tribute and respectful homage to the stature of Hegde will be through imbibing the democratic values and good governance model of Ramakrishna Hegde. The event was graced by Karnataka Chief Minister D K Shivakumar, former Chief Minister

Siddaramaiah, Union Minister Prahlad Joshi, former Vice President Venkaiah Naidu among many others.

**CRICKET-WOMEN'S T20 ASIA CUP**: In women's cricket, India will begin their T20 Asia Cup campaign against Thailand today at Dubai International Cricket Stadium. The match will start at 8:30 PM Indian Time. Harmanpreet Kaur will lead India, while Smriti Mandhana will be the vice-captain. India are the most successful team in the competition's history, winning three of five editions. However, they enter the tournament after the group-stage exits at the T20 World Cup. Thailand opened the tournament with a win over Hong Kong China on Friday. The eight-team Women's T20 Asia Cup sees India in Group A with Thailand, Hong Kong, and Pakistan.